


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, ఆగస్టు 22 2023 పేజీలు


### ప్రజా సమస్యలను

## త్వరితగతిన పరిష్కరించాలి

**-బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**-ప్రజల నుండి వినతుల స్వీకరణ**

**జిడబ్ల్యూఎంసీ, ఆగష్టు 21, మనం న్యూస్ :** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మరికొన్ని సమస్యల పరిష్కార్థం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఆయా వినతులు నిర్ధేశిత గడువులోగా పరిష్కరించి జవాబు దారిగా నిలవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా : 1. ఇంజనీరింగ్ 12, 2. హెల్త్ అండ్ సానిటేషన్ 04, 3. ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 11, 4. టౌన్ ప్లానింగ్ 32, 5. ఉద్యానవన విభాగం 02 మొత్తం 61 వచ్చాయన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఇటీవల వరదల నేపథ్యంలో అధికారులందరు సమష్టిగా కృషి చేయడంపై అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని కోనసాగించాలన్నారు. గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా పారిశుధ్యం మరింత మెరుగ్గా జరిగేందుకు ప్రతిరోజు ఉప కమిషనర్ లు, సీఎంహెచ్ఓ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. నాలల పూడికతీత ప్రణాళిక బద్ధంగా,సమర్ధవంతంగా చేయడం వల్ల ఇటీవల వరదలకు నీరు ఆగకుండా సాఫీగా వెళ్లాయని, దీనిని కొనసాగించి ఇంకను నాలల్లో పేరుకుపోయి ఉన్న డెబ్రిస్, వ్యర్థాలను తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ మలేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకొంటూ మలేరియా విభాగం ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు ప్రజల అవగాహన కల్పించాలని అన్నారు. ఈనెల 26 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్లో 50 వేల మొక్కలను నాటుటకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో చేపడుతున్న నాలల విస్తరణ, అనధికార నిర్మాణాల తొలగింపు పనులలో వేగం పెంచి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశించారు. ఇటీవల అనాధల సర్వే విజయవంతంగా పూర్తి చేశారని, గృహలక్ష్మి సర్వే కూడా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం వచ్చిన నిర్లక్ష్యాన్ని వీడి, అందరూ ఐక్యతతో సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనీసుర్ రషీద్, ఆర్ఎఫ్ఓ పాపయ్య, ఎస్ఈ కృష్ణారెడ్డి, సిఎంహెచ్ఓ డా రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయ లక్ష్మి, బయాలజీస్ట్ మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కడియం శ్రీహరికి

## స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యేగా టికెట్

**-అంబరాన్ని అంటిన బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**

**-రాజయ్య వర్గీలలో నిరుత్సాహం**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 21, మనం న్యూస్ :** బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరి పేరును ప్రకటించడంతో స్టేషన్ ఘన్ పూర్ బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. సోమవారం మధ్యాహ్నం తర్వాత టిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటించడం తడవుగా నియోజకవర్గ కేంద్రంలో గాంధీ చౌరస్తా, బస్టాండ్, కొత్త గాంధీ, అంబేద్కర్ సెంటర్, శివాజీ సెంటర్, వివేకానంద సెంటర్ల వద్ద భారీ బాణాసంచా పేల్చారు. స్థానిక బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా, శివాజీ సెంటర్, అంబేద్కర్ సెంటర్, వివేకానంద సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వందల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు గులాబీ జెండాలు చేత పట్టుకొని డప్పు చప్పులు, డీజే మోతలు, డాన్సులతో భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు నాలుగు గంటల పాటు పెద్ద ఎత్తున వ్యాపారస్తులు రైతులు యువకులు మహిళలు వివిధ వర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొనడం విశేషం కడియం శ్రీహరి వస్తున్నాడు అని తెలియగానే ఇంత మంది వచ్చారంటే ఇక వస్తే ఎలా ఉంటుందోనని మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉన్న కడియం శ్రీహరి వర్గీయులు నూతన ఉత్సాహంతో ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్ తాటికొండ రాజయ్య కార్యకర్తలకు ప్రజాప్రతి నిధులుగా పనిచేసిన వారి కొంత



నిరుత్సాహాన్ని ఇచ్చింది ఎందుకంటే నిన్నటి వరకు డాక్టర్ రాజయ్యకు టికెట్ వస్తుంది లక్ష మెజార్టీతో గెలుస్తాము


**-మిగతా 2లో**


## కార్యకర్తలే మూల స్తంభాలు

**కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే సిద్ధ కల్లప్ప సవాడి**



**నర్మెట్ట, ఆగస్టు 21, మనం న్యూస్ :** బిజెపి పార్టీకి కార్యకర్తలు, బూత్ అధ్యక్షులే మూల స్తంభాలు అని కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే సిద్ధ సవాడి అన్నారు మండల కేంద్రంలో కేఎస్ఆర్ గార్డెన్ లో సోమవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం అనంతరం సామూహిక వందేమాతరం ఆలపించారు. ఆయన నర్మెట్ట, తరిగొప్పుల మండలాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలకు, శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. 2024 లో దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడంలో ఎలాంటి సందేహం లేదని, తెలంగాణ రాష్ట్రంలో కూడా డబులు ఇంజన్ సర్కార్ ను తేవడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని వారు అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేసి తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిజెపి సర్కారు వస్తే ఆవాస్ యోజన ద్వారా ఇతర రాష్ట్రాలలో లాగా ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు కట్టిస్తుందని, రాష్ట్రంలో అయూశ్మాన్ భారత్ పథకం ద్వారా అర్హులైన అందరికీ రూ 5 లక్షలు వరకు వైద్య సదుపాయం కల్పిస్తుందని, ప్రకృతి వైపరీత్యాలతో వంట నష్టపోయే రైతులకు పసల్ బీమా యోజన అమలు చేస్తుందని , ఇప్పటికే రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన నిధితో పాటు అనేక సభ్యులు అందిస్తుందని, వైద్య రంగంలో సదుపాయాలను మెరుగుపరచడంలో పాటు ఉన్నత విద్యకు అవసరమయ్యే ఆర్థిక సహకారం అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రధాన మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రతి కడుపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం అసమర్ధ అవినీతి పాలన గురించి కూడా ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. కార్యకర్తలు సమిష్టిగా శ్రమించి జనగామలో బిజెపి ఎమ్మెల్యేను గెలిపించుకోవాలని రాష్ట్రములో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, నర్మెట మండల అధ్యక్షుడు ధారావత్ రాజు, తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ ప్రసాద్, మండల కార్యదర్శి ధారావత్ వినోద్, గంగం ప్రభాకర్ రెడ్డి, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవై మండల అధ్యక్షుడు రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాజు యాదవ్, అవినాష్, రంజిత్, శక్తి కేంద్ర ఇంచార్జిలు, మండల సోషల్ మీడియా కన్వీనర్లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్, ఆగస్టు 21, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## బోయినపల్లి వినోద్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్, ఆగస్టు 21, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం కేసీఆర్ నీ కలిసిన ఎమ్మెల్యే చల్లా



**వరంగల్, ఆగస్టు 21, మనం ప్రతినిధి :** పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ని మూడోసారి బిఆర్ఎస్ పరకాల నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా సోమవారం సీఎం కెసిఆర్ కి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తను భారీ మెజారిటీతో గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని సేవలు చేస్తానని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచేందుకు కృషి చేస్తానని సీఎం కెసిఆర్ కు పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన 65 కుటుంబాలు





### -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఆగస్టు 21, మనం న్యూస్ :** ఖానాపురం మండల కేంద్రంలో వివిధ పార్టీల నుండి 65 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సంపేట నియోజక వర్గం సీఎం కెసిఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ పార్టీకే సాధ్యమని నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వృద్ధ నాయకులు ఏపాటి అభివృద్ధి చేశారో జనాలను స్పష్టం చేయాలన్నారు. ఇన్నిసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన నాయకులు ప్రజల రవాణా దూరాన్ని తగ్గించడం కోసం ఖానాపురం మండలం నుండి పక్క మండలానికి కలిపే రోడ్డు నిర్మాణం చేయలేని నాయకుల పనిని నేను ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన నేను మున్నేరువాగు పై 40 కోట్ల రూపాయల వ్యయంతో చెన్నారావుపేట, తిమ్మరాయి పహాడ్ రెండు బ్రిడ్జి నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. వడగండ్ల వానతో ఖానాపురం మండల రైతులు పూర్తిగా నష్టపోయారని పార్టీ మండల నాయకత్వం నా దృష్టికి తేవడంతో వేకువజామునే పరిశీలించి, అధికారులను అప్రమత్తం చేసి రైతులకు వెన్నుదన్నుగా నిలబడి 6 కోట్ల 44 లక్షల రూపాయల పరిహారం ఈ నెల 25 తారీఖు నుండి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.నర్సంపేట నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఎలాంటి తారతమ్యం లేకుండా అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. ఖానాపురం మండల ప్రజలు చైతన్యవంతులని నా కంటే ముందు, నేను వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని మీరే వేదికగా అందరికి తెలియపర్చాలని నూతనంగా పార్టీలో చేరిన వారిని కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై, జరగాల్సిన పనులపై కనీసం ప్రెస్ మీట్ పెట్టి చెప్పే ప్రతిపక్ష నాయకుడే లేడని హెద్దేవచేశారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు లేవని, ఓన్లీ సీఎం కేసీఆర్ పక్షమే సాగుతుందని అన్నారు. నేడు నియోజకవర్గ స్థాయిలో జరిగిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున చేరికలు రివాజుగా మారాయని అన్నారు. 5 పర్యాయాలు పరిపాలించిన నాయకులు 60 ఏండ్లు ఎనక్కి తీసుకెళ్లితే మీ ఆశీర్వాదంతో గెలిచిన నేను సీఎం కేసీఆర్ అందించిన సహకారంతో నర్సంపేట నియోజకవర్గంను ఎడ్యుకేషన్ హబ్, హెల్త్ హబ్, ఇరిగేషన్ హబ్ మొత్తానికి "అభివృద్ధి నర్సంపేట" గా చేసానని తెలిపారు. నేడు ఎంపీపీ ప్రకాష్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలో చేరిన వారి పేర్లు కొట్టే వెంకట రత్నం, రాజబోయిన ఫున్నెష్, మర్రి సురేష్, చిన్నపెల్లి పోశాలు, తిక్క కమల్ హాసన్, బద్దెపూరి కుమారస్వామి, మాసారపు శ్రీనివాస్, జన్ను సాగర్, మైనార్టీ నాయకులు షేక్ రఫిక్ పాషా, షేక్ మున్నీర్ పాషా, మహ్మద్ రహమత్ పాషా, షేక్ కలిల్ పాషా, కాసోజు రామాచారి, రాళ్లబండి ప్రసాద్, తౌడోజు ఉపేంద్రా చారి, పర్వతపు నారాయణ, కోయగురి కుమారస్వామి, కందిగొండ శ్రీను, శ్యామంతుల రవి, కోడూరి సాంబరాజు, రాంబాబు, పోలోజు బ్రహ్మం, మర్రి శ్రీను, మహిళలు మొత్తం 65 కుటుంబాలకు ఎమ్మెల్యే పెద్ది కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.- ఈ కార్యక్రమంలో ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,ఎంపిటిసి మర్రి కవిత, ఉపసర్పంచ్ మేడిద కుమార్, సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు బొప్పిడి పూర్ణచంద్రరావు, నాయకులు రెడ్డి నాగార్జున రెడ్డి, వల్లపు శ్రీనివాస్, బోడ పూలు నాయక్, కొలిశెట్టి పూర్ణచంద్రరావు, గంగాపురం రాజు, గంగాపురం రమేష్ మైనార్టీ నాయకులు ఎండి హాజహార్, గులాం మహమ్మద్, నజీర్, తోటకూరి రాజు,ఓర్సు రవి,మర్రి రామస్వామి, జన్ను సురేష్, చిన్నపెల్లి వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి సుధాకర్, పీసరి వెంకన్న, తదితరులు ఉన్నారు.

### కడియం శ్రీహరికి

# స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యేగా టికెట్





**మొదటి పేజీ తరువాయి.....** 5వ సారి ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలో ఉంటామని ప్రతి సభలో చెప్పుకున్నటు వంటి కార్యకర్తలకు నాయకులకు కొంత నిరుత్సాహాన్ని నింపింది.అయితే కడియం శ్రీహరి రాజయ్య కలిసి పని చేయాలని గ్రామాలలో తిరగాలని సమన్వయంతో పని చేస్తేనే గెలుస్తారని ఆది నాయకత్వం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పాడంటూ ప్రచారం జోరుగా సాగుతున్నది దీనికి కొంతమంది కార్యకర్తలు ఆయన వస్తే కడియం శ్రీహరి గెలుపు కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని కావున నాయకత్వం తప్పకుండా రాజయ్యను తిరగకుండా చూడాలని కోరుతున్నారు. కార్యక్రమంలో బెల్దే వెంకన్న, బూర్ల శంకర్, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పురమని రజాక్, పోగుల సారంగపాణి, రాపోలు మధుసూదన్ రెడ్డి, ఐలోని సుధాకర్, నీల గట్టయ్య, రెడ్ల సోమయ్య, తెల్లాకుల రామకృష్ణ, నీరటి ప్రభాకర్, భూక్య స్వామి నాయక్, నరేందర్, బోసు ఐలయ్య, యాకుబ్ పాషా, పల్లె రవి, మంద రాజు, వెంకటేష్ నాయక్, అక్కనపల్లి సత్తయ్య, సానాది రాజు, ఫాతి కుమార్, అంబడి కిషన్ రాజ్, మారపాక ఇసాక్, ఎర్రబెల్లి చేరాలు పాల్గొన్నారు.

## బస్సు పాసుల కౌంటర్‌ను ప్రారంభించిన డిపో మేనేజర్ వెంకటేశం



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 21, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ బస్టాండ్ లో బస్సు పాసుల కౌంటర్ ను వరంగల్ 1 డిపో మేనేజర్ వి వెంకటేశం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈ సేవలు వినియోగపడతాయని తప్పకుండా విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పాలకుర్తి, జఫర్గడ్, వర్ధన్నపేట, ఘన్పూర్, జనగాం, వరంగల్, హైదరాబాద్ పట్టణాలకు వెళ్లే బస్సులు రద్దీగా ఉంటాయని హనుమకొండకు వెళ్లి బస్సు పాసులు తీసుకోవాలంటే విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి అనే ఉద్దేశంతో స్టేషన్ ఘన్‌పూర్ లో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు బస్సు పాసులే కాకుండా ఇతర బస్సు పాసులను కూడా అందిస్తామని వారన్నారు



## గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన రైల్వే కార్మిక నేత యాదవ రెడ్డి

**-ప్రదానం చేసిన రాజస్థాన్ సన్‌రైజ్ యూనివర్సిటీ**



**ఖాజీపేట, ఆగస్ట్ 21, మనం న్యూస్ :** ఖాజీపేటకు చెందిన ప్రముఖ రైల్వే కార్మికోద్యమ నేత, సామాజిక కార్యకర్త కర్ర యాదవరెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వేలాదిమంది బాలకార్మికులను పాఠశాలల్లో చేర్పించిన, మూఢనమ్మకాల నిర్మూలన కోసం వందలాది గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టిన యాదవరెడ్డికి రాజస్తాన్ రాష్ట్రంలోని సన్‌రైజ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ మేరకు గోవాలో సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో తన సతీమణితో కలిసి ఆయన ఈ అవార్డును అతిథుల చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ తన జీవితంలో గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.

# దేవాలయాలే గ్రామ అభివృద్ధికి మూలాలు

**-సోమిడిలో ఘనంగా జరిగిన నవగ్రహ ఆంజనేయ నాగేంద్ర విగ్రహ ప్రతిష్ఠాపనలు**

**-ప్రధాన పురోహితులు వెంకటేశ్వర్ల శర్మ**



**ఖాజీపేట, ఆగస్ట్ 21, మనం న్యూస్ :** కాజీపేట పట్టణ పరిధిలోని సోమిడి గ్రామంలో గల సోమేశ్వరాలయంలో నవగ్రహ భక్తాంజనేయ సుబ్రహ్మణ్య స్వామి దేవతామూర్తుల పునః ప్రతిష్టా కార్యక్రమము సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం 9.21 ని.ల సుముహూర్తానికి యంత్ర ప్రతిష్ట చేయబడింది. దేవతా విగ్రహలకు కళన్యాస, అంగన్యాసాలు చేసి స్థిర ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. నాగుల పంచమి కలిసి రావడంతో దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్ట చేసిన సుబ్రహ్మణ్య స్వామి వారికి గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాదులు నిర్వహించుకుని ఆంజనేయస్వామి నవగ్రహాలకు విశేష పూజలు జరిపారు. ప్రధాన పురోహితులు ఐనవోలు వేంకటేశ్వర శర్మ మాట్లాడుతూ దేవాలయాలు గ్రామ అభివృద్ధికి మూలాలు అని గ్రామాలలో ఆలయాలు సంస్కారాన్ని నేర్పుతాయని అన్ని వర్గాల వారిని కలిపి ఆనందంగా ఉంచే స్థానం దేవాలయాలని వారు తెలిపారు. లోక క్షేమాన్ని కోరుతూ భక్తులు దర్శించుకునంత మాత్రేన సర్వ అభీష్టాలు నెరవేరటం ఆరోగ్య అభివృద్ధి సర్వా భీష్టాలు నెరవేరుతాయని తెలిపారు. బ్రహ్మశ్రీ వేదమూర్తులు అయినవోలు రాధాకృష్ణశర్మ, అయినవోలు సాయికృష్ణశర్మ, ఎల్లంబట్ల క్రాంతికుమార్ శర్మ, పండితులు ఎల్లంబట్ల రవీందర్ శర్మ,త్రిగుళ్లశ్రీనివాస్ శర్మ, కందికోట శ్రీనివాస్ శర్మ,శంకర్ శర్మ,సాయి దత్త, వేణుగోపాల్ స్వామిలు పూజలు నిర్వహించారు. విగ్రహదాతలు చిన్న కొమరయ్య జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మీ కుటుంబ సభ్యులు సుంచు అశోక్, కవితలు భక్తాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని, నాగేంద్ర నవగ్రహ విగ్రహ దాతలు చింతకుంట ప్రవీణ్ కుమార్, స్రవంతి కుటుంబ సభ్యులు ప్రతిష్టాపన విజయవంతంగా జరిగిందని ఆనందపడ్డారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జక్కుల రమారవీందర్,గ్రామ పెద్దలు సుంచు చంద్రయ్య, శ్రీహరి, సుంచు కృష్ణ,పోలు సాంబమూర్తి, రావుల చంద్రగుప్త, పెసరు రాజు, రావుల సుదర్శన్, సుంచు సహదేవ్, సుంచు శేషాద్రి, సుంచు రామచందర్, సుంచు లక్ష్మణ్, బొల్లికొండ యాదగిరి, రావుల గురుమూర్తి, పోలు రవి కిరణ్, జి కిరణ్, గోనెల శేఖర్, సుంచు వనరాజు, పాలడుగుల రామస్వామి, మనోహర్, సుంచు సారంగపాణి, సుంచు మంజునాథ్, జక్కుల మల్లేష్ పాల్గొన్నారు.

# తూర్పు టికెట్ నరేందర్‌కే...





**-సార్ ఆశీర్వాదం, ప్రజా దీవెనకు కృతజ్ఞతలు..**

**-జీవితాంతం మీకు రుణపడి ఉండా..**

**-మీకు సేవ చేసి మీ రుణం తీర్చుకుంటా..**

**-హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు**

**వరంగల్, ఆగస్టు 21, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు టికెట్ నన్నపునేని నరేందర్ కే దక్కింది. సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 115 అభ్యర్థులలో నన్నపునేని నరేందర్ కు టికెట్ దక్కింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ నాకు మరోమారు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రులు, నియోజకవర్గ నాయకులకు, చైర్మన్లు, మేయర్, ఇతర ప్రజా ప్రతినిదులు, కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక సామాన్యుడైన నాకు రెండు సార్లు అర్బన్ అద్యక్షుడిగా, మేయర్ గా, రెండుమార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కేసీఆర్ కి జన్మతా రుణపడి ఉంటానన్నారు. కరోనా తో కొంత సమయం పోయినా గొప్ప గొప్ప కార్యక్రమాలు, అభివృద్ధి చేపట్టుకుంటున్నాం, మరోమారు ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానన్నారు. నరేందర్ కు మరోసారి వరంగల్ తూర్పు టికెట్ ప్రకటించడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మల్హార్‌లో అంబరాన్నంటిన సంబరాలు



**మల్హార్, ఆగస్టు 21, మనం న్యూస్ :** సీఎం కేసీఆర్ సోమవారం బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్ ని అధికారికంగా ప్రకటించడంతో మల్హార్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. మండలంలోని కొయ్యూరు, తాడిచెర్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు కలిసి పెద్ద ఎత్తున టపాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ని అఖండ విజయంతో గెలిపించుకొని మంథని గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస రావు, పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్ రావు, నాయకులు తాజొద్దీన్, కోట రవి, చెప్యాల రామారావు, వాల యాదగిరి రావు, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షులు జాగరి హరీష్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి. అయూబ్ ఖాన్, సర్పంచ్ సిద్ది లింగమూర్తి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బూడిది సదానందం, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు గుంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి..

### -శివుడికి అభిషేకాలు, నైవేద్యాలు



**నర్మెట్ట, ఆగస్టు 21, మనం న్యూస్ :** శ్రావణ సోమవారం నాగుల పంచమి రెండు ఒకేరోజు రావడంతో సోమవారం మండలంలోని ఆలయాలు భక్తులతో మహిళలు నాగమయ్యకు పాలు, పండ్లు, ప్రత్యేక తీపి వంటగలను శివుడికి పంచామృతం, నారికేళం ,భస్మం తో అభిషేకాలు నిర్వహించి ఏక బిల్వం, త్రిదళం, శ్వేత, అర్కమ్ సమర్పించి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## వొడితెల సతీష్ బాబుకి మూడోసారి టికెట్

### -భీమదేవరపల్లి వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 21, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు ఆనందంలో మునిగాయి ముచ్చటగా మూడోసారి వోడితల సతీష్ బాబు కు బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అవకాశం రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో సతీష్ బాబు దూసుకుపోతున్నాడని మూడోసారి విజయం సాధించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తారని జడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ తెలియజేశారు. బీఆర్ఎస్ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎలక్షన్ కు మూడు నెలల ముందే అభ్యర్థులను కేటాయించి దూకుడుగా వ్యవహరిస్తుంది కనీసం ప్రత్యర్థులు డాంబికలు పలుకుతున్నాయని పోటీ చేసే నాయకులే కరువయ్యారని ముందుగా ప్రకటించే సత్తా ప్రత్యర్థి పార్టీలకు లేదని కెసిఆర్ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి విజయ డంకా మోగిస్తారని హర్షం వ్యక్తం చేశారు.

## కొత్తకొండలో శ్రావణమాస నక్షత్ర దీక్షలు ప్రారంభం



**భీమదేవరపల్లి, ఆగస్టు 21, మనం న్యూస్ :** వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ మండలం భీమదేవరపల్లి జిల్లా హనుమకొండ నందు శ్రావణ మొదటి సోమవారము పురస్కరించుకొని నక్షత్ర దీక్ష మాల ధారణ స్వాములతో ఆలయం కిటకిట లాడుతుంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు రెడ్డి నరసింహారెడ్డి ధర్మపత్ని లావణ్య హుజురాబాద్ వాస్తవ్యులు కొత్తకొండ ఆలయంలో ప్రత్యేకంగా శ్రావణమాస పూజలు గావించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, స్వాములు పాలుపంచుకున్నారని ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు పేర్కొన్నారు.

### సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే విధంగా

# పునాదులు వేసింది రాజీవ్ గాంధీ-రాజీవ్ గాంధీ



**హనుమకొండ, ఆగస్టు 21, మనం ప్రతినిధి :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి, ఎంజిఎం కూడలి వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి టైలర్ స్ట్రీట్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పూల మూల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా సుస్థిర పాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రకెక్కారు భారత దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన దూరదర్శి రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే విధంగా పునాదులు వేసింది రాజీవ్ గాంధీ భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు ఆధ్యులు రాజీవ్ గాంధీ. రాజీవ్ గాంధీ అధికారంలో ఉన్న సమయంలో, ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీలు ఎంటిఎన్ఎల్, విఎస్ఎన్ఎల్ అభివృద్ధి చేయబడ్డాయి యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది రాజీవ్ గాంధీ గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని, ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు. రాజీవ్ సంస్కరణ ఫలితాలు మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం. అభివృద్ధికోసం ఆఖరు రక్తపు బొట్టు వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించారు రాజీవ్ గాంధీ ఆశయాలకోసం, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ బాధ్యులు నమిండ్ల శ్రీనివాస్, పిసిసి మాజీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షుడు కూర వెంకట్, జిల్లా ఏఐయుడబ్ల్యూసి జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వప్న, ఎంవి సమత, జిల్లా ఎన్ఎస్యుఐ అద్యక్షుడు పల్లకొండ సతీష్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు కన్వినర్ పులిరాజు సీనియర్ నాయకులు తౌటం రవీందర్, మహమ్మద్ అంకుష్, నల్ల సత్యనారాయణ, బండారి జనార్ధన్ గౌడ్, బొంత సారంగం, ఇప్ప శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి డివిజన్ అద్యక్షులు మహమ్మద్ జాఫర్, కొండా నాగరాజు, సయ్యద్ అఫ్సర్, గన్నారపు సంగీత్, నాయకులు కే. సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రవణ్ కుమార్, సంగాల ప్రశాంత్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ బాకి, మహమ్మద్ నదీం, సాజిద్, సాయిరాం యాదవ్, పి అనిత, దినేష్, అలెగ్జాండర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**వరంగల్, ఆగస్టు 21, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ వర్దన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

### గుగ్గిళ్ళ సుశీలను సన్మానించిన

## కలెక్టర్ సిక్తా పట్నాయక్



**హనుమకొండ, ఆగస్టు 21, మనం న్యూస్ :** ఆగస్టు 21 ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో పలువురు వయోవృద్ధులను సోమవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామము, మండలము వెంకటాపూర్ (ములుగు), జిల్లా ములుగు కు చెందిన వయోవృద్ధురాలు గుగ్గిళ్ళ సుశీల ను హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ మహేందర్ జీ, సీడబ్ల్యూసీ మాజీ చైర్మెన్ డాక్టర్ అనితా రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు వలబోజు రాంబ్రహ్మ చారి, కజాంపురం సుజాత దామోదర్, కట్కోజ్వల వీణ, మట్టెవాడ శారద (రజిత) సురేందర్ పాల్గొనగా, వలబోజు సునిత రవీందర్, గుగ్గిళ్ళ రాజమణి వసంతా చారి, గుగ్గిళ్ళ రేణుక రవీంద్ర చారి, గుగ్గిళ్ళ మాధవి గుగ్గిళ్ళ సుశీల కు, వయోవృద్ధులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

### వీర తిలకం దిద్దిన

## ఎమ్మెల్యే నరేందర్ సతీమణి





**వరంగల్ శివనగర్, ఆగస్టు 21, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్నపునేని నరేందర్ ను మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా నరేందర్ కు ఎమ్మెల్యే సతీమణి విర తిలకం దిద్ధి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా ప్రక్రియ









### కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్, ఆగస్టు 21, మనం ప్రతినిధి :** జిల్లాలో సోమవారం రోజున నాని గార్డెన్ లో మద్యం దుకాణాలకి నిర్వహించిన డ్రా ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023-2025 సంవత్సరానికి గాను జిల్లాలో పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట స్టేషన్లు పరిధిలో మొత్తం 2,938 దరఖాస్తులు వచ్చాయాని..అట్టి దరఖాస్తుల నుండి 63 మందిని 63 షాపులకు లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ దరఖాస్తుల ద్వారా రూ 58 కోట్ల 76 లక్షల ఆదాయం ప్రభుత్వ ఖజానాకి జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రక్రియ అంతా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అన్నారు. డ్రా ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్, అగ్నిమాపక, వైద్య శాఖ అధికారులు ఎంతగానో తోడ్పాటు అందించారన్నారు. డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి అంజన్ రావు, ఆర్ లక్ష్మ నాయక్, జిల్లా మద్యపాన నిషేధ, ఎక్సైజ్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంబురాలు









**వరంగల్, ఆగస్టు 21, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి శుభాకాంక్షల వెల్లువ, భారీ ర్యాలీ, అంబరాన్నంటిన సంబురాలు వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు జరుపుకున్నారు. కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి.





